# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖరారు



**భద్రాచలం ,ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం లో నేడు జరిగే శ్రీసీతారాముల కల్యాణోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఖరారు అయింది . ఉదయం 8. 30 గంటలకు ముఖ్యమంత్రి నివాసం నుండి బేగంపేట్ ఎయిర్ పోర్ట్ కు చేరుకొని హెలికాప్టర్ ద్వారా 10 గంటలకు సారపాక లోని ఐటిసి కు చేరుకుంటారు . అక్కడినుండి నేరుగా శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుంటారు .. అనంతరం మిథిలా స్టేడియం కు చేరుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణంలో పాల్గొంటారు . అనంతరం 12. 30 గంటలకు సారపాక చేరుకొని సన్నబియ్యం లబ్ధిదారుడు గిరిజన నాయకపోడు వర్గానికి చెందిన బుర్రం శ్రీనివాస్ ఇంట్లో భోజనం చేయనున్నారు . అనంతరం ఐటిసి గెస్ట్ హౌస్ కు చేరుకొని మధ్యాహ్నం 2. 15 నిమిషాలకు హెలికాప్టర్ గుండా హైదరాబాద్ తిరుగుప్రయాణం అవుతారు


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 06-04-2025 | పేజీలు: 6




- నేడు అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణం.
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి
- 11 ఏళ్ల తర్వాత పట్టు వస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి

# సీతారాముల కళ్యాణం చూద్దాము రారండి





భద్రాచలం, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి): దక్షిణ ఆయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాద్రి భక్తాద్రిగా మారింది. మిథిలా స్టేడియంలోని శిల్పకళా కోలితమైన వేదికపై చైత్రశుద్ధ నవమి అయిన నేడు శ్రీ సీతారామనంద్రస్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ముందుగా ప్రధాన ఆలయంలో మూలవరులకు కల్యాణం నిర్వహిస్తారు. అనంతరం సీతారామచంద్రస్వామిని మేళతాళాలు, భక్తజన కోలాటాలు, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కళ్యాణ మండపానికి తీసుకొస్తారు. ఉదయం 10.30 మంచి మధ్యాహ్నం 12.30 వరకు శ్రీ పాంచరాత్ర ఆగమన శాస్త్ర అనుగుణంగా, అత్యంత శాస్త్రీయంగా స్వామివారి కళ్యాణం నిర్వహిస్తారు. ఈ వేడుకను వీక్షించేందుకు దేశం


మిగతా 2లో




# "ఆపరేషన్ చేయూత" సక్సెస్

## 86 మంది దళ సభ్యులు లొంగుబాటు

- వీరిలో 20 మంది మహిళా దళ సభ్యులు
- ఈ సంవత్సరం 224 మంది మావోయిస్టుల లొంగుబాటు.
- ప్రజలలో ఆదరణ కోల్పోవడంతో జనజీవన స్రవంతిలోకి మావోయిస్టులు.
- విలేకరుల సమావేశంలో ఐ జి పి చంద్రశేఖర్ రెడ్డి.


3లో


పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయుత సత్ఫలితాలను ఇస్తుంది. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, ములుగు జిల్లా పోలీసులు చేస్తున్న కృషి ఫలిస్తుందని మల్టీజోన్-1 ఐ జి పి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 86 మంది మావోయిస్టు సభ్యులు తమ ముందు లొంగిపోయారని దీనికి కారణం ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా పోలీసులు చేస్తున్న కృషేనని ఆయన అన్నారు.

# సీతారాముల వారి కళ్యాణానికి మండల వ్యాప్తంగా ముస్తాబైన ఆలయాలు..

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి).**

అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా కొలువై ఉన్న సీతారాముల వారి ఆలయాల్లో కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు చేశారు. అన్నపురెడ్డిపల్లి రామాలయంలో వేంచేసియున్న సీతారాముల కళ్యాణానికి రామాలయం కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈరోజు కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే మంగళ తోరణాలతో సీతారామ స్వామివార్లకు అభిషేకం చేసి పెళ్లి కుమారుని చేశారు. పసుపు కొట్టు కార్యక్రమము, తలంబ్రాల బియ్యం కలుపుట జరిగినది. అనంతరం స్వామివారికి ప్రత్యేకించి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను భక్తులకు ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు, రామభక్తులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రామాలయం కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# సీతారాముల కళ్యాణం చూద్దామురారండి

**మొదటి పేజీ తరువాయి**

నలుమూలం నుంచి భక్తులు తరలిరావడంతో భద్రాద్రిక్షేత్రం శ్రీరామ నామస్మరణతో మారుమోగుతోంది. విద్యుద్దీపాల వెలుగులో రామాలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్టీసీ 800పైగా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. నవమి కల్యాణం, మహాపట్టాభిషేకం మహోత్సవాలను దృష్టిలో ఉంచుకొని దేవస్థానం వారు ప్రసాదం కోసం 2 లక్షల లడ్డూలను, 200 క్వింటాళ్ల తలంబ్రాలు సిద్ధం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డాగ్ స్క్వాడ్ , బాంబు స్క్వాడ్ విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.

**32 వేల మందికి తిలకించేందుకు అవకాశం.**

సీతారాముల కళ్యాణ క్రతువుకు వేదికగా నిలిచే మిథిలా స్టేడియాన్ని ఆలయ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సిద్ధం చేశారు. 32వేల మంది ప్రత్యక్షంగా స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు అణువుగా ఏర్పాట్లను పూర్తి చేయగా, ఇందుకు అవసరమైన ఏర్పాట్లును స్టేడియం ప్రాంగణంలో చేశారు. ఇందుకోసం సెక్టార్ స్పాన్ రూపొందించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు రానున్నాడు. అలాగే న్యాయమూర్తులు. ఐఎఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు ఇతర ప్రముఖులు హాజరు కానుండడంతో అందుకు అనుగుణంగా వీరి కోసం ప్రత్యేక సెక్టార్ల రూప కల్పన చేశారు. దేవస్థానం అదికారులు విక్రయించిన కళ్యాణ టికెట్ల ఆధారంగా సెక్టార్లను సిద్ధం చేశారు. స్టేడియం ప్రాంగణాన్ని 24 పెక్టార్లుగా విభజించారు. అన్ని సెక్టార్ల నుంచి మొత్తం 34వేల మంది భక్తులు కల్యాణ ఉత్సవాలను వీక్షించే అవకాశం ఉంది. భక్తుల కోసం 75 సీసీ టీవీలు, ఆరు ఎల్ ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా అధికార యంత్రాగం తరపున నాలుగు లక్షల తాగునీటి ప్యాకెట్లను సిద్ధం చేశారు. అలాగే కళ్యాణం అనంతరం స్వామి వారి తలంబ్రాలు, లడ్డూ ప్రసాదాల పంపిణీ కోసం 80 కౌంటర్లు ఏర్పాటు చేశారు. 2లక్షల లడ్డూలను, 200 క్వింటాళ్ల తలంబ్రాలను పంపిణీకి సిద్ధం చేశారు.



**పట్టు వస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి**

నేడు భద్రాద్రి లో జరిగే సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యి రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలను ముత్యాల తలంబ్రాలను సమర్పించనున్నారు. వాస్తవానికి భద్రాద్రి రామయ్య కళ్యాణంలో ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను రాష్ట్ర ప్రభుత్వం తరపున సమర్పించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. తొలుత ఈ సంప్రదాయానికి నైజాం నవాబు తానీషా శ్రీకారం చుట్టారు. అనంతరం భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లిన తరువాత తొలినాళ్లలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి లేదా దేవాదాయ శాఖ కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించేవారు. 1973లో అప్పటి ముఖ్యమంత్రి, జిల్లాకు చెందిన జలగం వెంగళరావు పట్టు వస్త్రాలు తెచ్చే సంప్రదాయానికి నాంది పలికారు. నాటి నుంచి నేటి వరకు ఎందరో ముఖ్యమంత్రులు స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం డా. మర్రి చెన్నారెడ్డి, టంగుటూరి అంజయ్య, భవనం వెంకటరామిరెడ్డి, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబునాయుడు, డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి, కొణిజేటి రోశయ్య, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం తరపున పలుమార్లు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఇందులో చంద్రబాబునాయుడు అందరి కంటే అత్యధికంగా రామయ్యకు సమర్పించడం విశేషం. కాగా 2009లో జరిగిన ఎన్నికల సమయంలో నవమి రావడంతో ప్రోటోకాల్ సమస్య కారణంగా అప్పటి రెవెన్యూ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి వీరభద్రయ్య రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015, 2016లో సీఎం కె.చంద్రశేఖర్‌రావు దంపతులు రామయ్యకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. 2017లో అప్పటి రాష్ట్ర గవర్నర్ నరసింహన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు సమర్పించిన గవర్నరుగా ఆయన రికార్డు సృష్టించారు. 2018 నుంచి 2022 వరకు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తూ ఉన్నారు. ముత్యాల తలంబ్రాలను 2015, 16లో తీసుకొచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆ తర్వాత ఆ విధానానికి స్వస్తి పలికారు. ఆ తర్వాత ఒకసారి ఆయన మనవడు హిమాన్షుతో రామయ్యకు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అప్పట్లో ఆ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాన్ని సైతం సృష్టించింది. ఇలా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భద్రాద్రి రామయ్యకు పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించే విషయంలో గత ప్రభుత్వం అవలంబించిన తీరు రామ భక్తులను తీవ్రంగా కలిచి వేసింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత ఏడాది శ్రీరామనవమికి ఎంపీ ఎన్నికల కోడ్ ఉండటంతో సీఎం రాలేదు. ఈసారి నవమికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి రానున్నట్లు అధికార వర్గాల ద్వారా సమాచారం. ఈ నేపథ్యంలో 11 ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన ఈ తంతును తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ధరించనుండటంతో రామ భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### భక్తులు ఆనందంగా వచ్చి సంతృప్తిగా వెల్లాలి:భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి రామయ్య కల్యాణాన్ని తిలకించడానికి వచ్చే భక్తులు ఎంత ఆనందంగా వస్తారో అంతే సంతృప్తితో తమ గమ్యస్థానాలకు చేరుకోవా అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తెలిపారు. భద్రాచలంలో రామయ్య కళ్యాణ ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఉష్ణోగ్రత అధికంగా ఉండటంతో 200 చోట్ల తాగునీరు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే మజ్జిగ ప్యాకెట్లు సైతం అన్ని సెక్టార్లతో పాటు ఇతర ప్రాంతాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు. గోదావరి స్నానఘట్టాల వద్ద భక్తులు నిర్దేశించిన ప్రాంతాలను దాటి వెళ్లి స్నానం చేయకుండా గజ ఈతగాళ్లు పర్యవేక్షించాలన్నారు.

## భద్రాద్రిలో భారీ భద్రత

**బందోబస్తుకు 2,000 మంది సిబ్బంది**

**ఎస్పీ రోహిత్ రాజ్ వెల్లడి**



భద్రాచలం,ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి ) :

భద్రాచలంలో 06 ,07 తేదీలో జరిగే శ్రీరామనవ మి, పట్టాభిషేకం వేడుకలకు రెండు వేల మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నట్లు ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. భద్రాచలంలో శనివారం ఆయన శ్రీరామనవమి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సీతారామల కల్యాణానికి వీవీఐపీ, వీఐపీలతో పాటు సామాన్య భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, మావోయిస్టు ప్రభావిత, ఏజెన్సీ ప్రాంతం కావడంతో వారందరి భద్రత దృష్ట్యా ఇప్పటి నుంచే కూంబింగ్ చేస్తున్నామని తెలిపారు. భద్రాచలంలో వాహనాల ప్రార్కిం గ్ సమస్యను అధిగమించేలా చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూట్, పార్కింగ్ స్థలాలు, తలంబ్రాల కౌంటర్లు, లడ్డూ ప్రసాదం స్టాళ్లు, కళ్యాణమండపంలో ఉన్న అన్ని సెక్టార్లకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశామని, ఇందుకు https//bhadrachalam.netlify.appఆన్లైన్ లింక్ రూపొందించామని చెప్పారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్,పట్టణ సిఐ రమేష్ ,సిబ్బంది పాల్గొన్నారు

## గిరిజన మ్యూజియం ఏర్పాటు అభినందనీయం

**ఎమ్మెల్యేలు తెల్లం, పాయం**

భద్రాచలం, ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి ):

గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రాచుర్యంలోకి తేవడానికి ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం అభినందనీయమని భద్రాచలం, పినపాక ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ట్రైబల్ మ్యూజియంను సందర్శించిన వారు మ్యూజియంలో వివిధ గిరిజన కళాకృతులు, పెయింటింగ్ చిత్రాలు, ఇతర పనిముట్లు పరిశీలించి గిరిజన ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా ఉన్నాయని, పర్యాటకులు, భక్తులు వీటిని సందర్శించి గిరిజన ఆచారాలు తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. మ్యూజియం ఏర్పాటుకు ఐటీడీఏ పీవో రాహుల్, యూనిట్ అధికారుల కృషి ఎంతో ఉందని పీవోను అభినందించారు. ఈ కళాఖండాల ద్వారా ప్రజలకు గిరిజన చరిత్ర అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీవో రాహుల్తో పాటు ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, డీడీ మణెమ్మ, ఈఈ తానాజీ, డీఎస్ఈవో ప్రభాకర్రావు, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి, అధికారులు పాల్గొన్నారు.





# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి):**

భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా దేవదానం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలో అనేక అసమానతలను ఎదిరించి ,పీడిత ప్రజల పక్షాన నిలిచి అతి చిన్న వయసులోనే చట్ట సభకి ఎన్నికై, ఎక్కువ కాలం పార్లమెంటు సభ్యునిగా,అలాగే ఎక్కువ కాలం కేంద్ర మంత్రిగా అనేక పదవిలలో కొనసాగిన రికార్డు సృష్టించి , ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీని ఎదిరించి నిలిచి ఆమెతోనే శభాష్ అనిపి%శీ%చుకున్న ధీరశాలి అని అన్నారు. తూర్పు పాకిస్తాన్ గా పిలువ బడే బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్తాన్ తో యుద్ధం చేసి గెలిచిన భారత రక్షణశాఖకు ఆయనే మంత్రి కావటం విశేషం, చివరిగా భారతదేశ ఉపప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సేవలు దేశానికి అందించిన భరతమాత ముద్దుబిడ్డ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అనటంలో ఎటువంటి సందేహం లేదు అలాంటి మహానుభావుని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సున్నం రమేష్,కోశాధికారి పేరాల నాగరాజు, సీనియర్ అడ్వకేట్ అవులూరి సత్యనారాయణ, పడిశిరి శ్రీనివాస్, మాదాస్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షింతలు, పిండి వంట ఫలహారాలు, పూలు పండ్లు సమర్పణ

**ఇల్లందు, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి:**

ఇల్లందు సత్యనారాయపురం అటవీ ప్రాంతంలో ఉన్న హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్ లో నిర్వహించనున్న శ్రీ రామ నవమిని పురస్కరించుకొని స్థానిక ఆదివాసి మహిళలు (పోకల దమ్మక్క వారసులు) వారి ప్రాచీన సంప్రదాయరీతిలో శ్రీ సీతరాముల కళ్యాణానికి గోటితో వలచిన అక్షింతలతో పాటు ఉపవాస దీక్షతో ఉండి తయారు చేసిన వివిధ రకాల పిండి వంటలు పలహారాలు, పూలు, పండ్లతో మేళ తాలాలతో కొమ్ము నృత్యాల నడుమ కుల మతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్ళి శనివారం హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్ నందు అందచేశారు. హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్ లో శ్రీ సీతారాముల కళ్యాణ మహొూత్సవంతో పాటు పట్టాభిషేకం నిర్వహించడం సంతోషకరమన్నారు.



# "ఆపరేషన్ చేయూత" సక్సెస్

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి):**



తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లా పోలీసులు, సి ఆర్ పి ఎఫ్ అధికారులు ఆదివాసి ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలవడానికి మావోయిస్టు సభ్యులు మొగ్గు చూపుతున్నారని అన్నారు. లొంగిపోయిన 86 మందికి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఆదివాసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై లొంగిపోవడం జరిగిందని తెలిపారు. ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి జనజీవన స్రవంతిలోకి మావోయిస్టులు. గత కొంతకాలంగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ ఆదివాసి ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా బలవంతపు వసూళ్లే లక్ష్యంగా పనిచేస్తూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందుతే తమకు మనుగడ ఉండదని భావించి అమాయక ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా నిత్య జీవనం కోసం సంచరించే ప్రదేశాల్లో మందు పాత్రలను అమర్చుతూ వారి యొక్క మరణాలకు ప్రత్యక్ష కారణమవుతున్నారని అన్నారు. ఈ సంవత్సరంలో 224 మంది మావోయిస్టుల లొంగుబాటు.. 2025 సంవత్సరం మొదటి నుండి ఇప్పటివరకు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో 224 మంది మావోయిస్టులు లొంగుబాటు జరిగిందని ఐజిపి అన్నారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే పార్టీ సభ్యులు వారి కుటుంబసభ్యుల ద్వారా గాని, స్వయంగా గాని తమ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లను, లేదా జిల్లా ఉన్నతాధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన దళ సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలంగాణ ప్రాంతానికి చెందిన పెద్ద నాయకులు జనజీవన స్రవంతిలో కలిసినట్లయితే వారికి ప్రత్యేకమైన నగదు, ఇతర పునరావాస సదుపాయాలు అందించడానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టుల అందరికీ చెక్కులు, నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ములుగు జిల్లా ఏఎస్పి శివం, ఐపీఎస్ అధికారి రిత్విక్ సాయి ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీఈజీజేఏసీ నాయకులు

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే టిఈజి జేఏసీ లక్ష్యం
పెండింగ్లో ఉన్న ఐదు డి ఏ లను తక్షణమే అమలు చేయాలి
పి ఆర్ సి నీ అమలు చేసి ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి
ఉద్యోగుల సమస్యలపై మే నాలుగున రాష్ట్రస్థాయి ఉద్యోగ సదస్సు
మే 15న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు జూన్ 9న మహా ధర్నా
విలేకరుల సమావేశంలో టీఇజి జేఏసీ రాష్ట్ర చైర్మన్ జగదీశ్వర్
ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు లు వెల్లడి

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 5, ప్రజా జ్యోతి**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ పోరాటం చేస్తుందని జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ఏలూరు శ్రీనివాసులు తెలిపారు, శనివారం పాల్వంచలోని సుగుణ గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానంగా ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను తక్షణమే ఇవ్వాలని, అదేవిధంగా పి ఆర్ సి ని అమలు చేయడంతో పాటు ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని పెన్షన్స్ సకాలంలో అందించాలని పరువు డిమాండ్ చేశారు, జేఏసీ ఆధ్వర్యంలో నూతన గ్రామ రెవెన్యూ వ్యవస్థలో రద్దయిన వీఆర్వోలను వారి ఎంపికల ప్రకారం రెవెన్యూ శాఖకు తిరిగి తీసుకురావడం కోసం, సీనియర్టి ప్రకారం వారి సేవలను రెవెన్యూ శాఖలో క్రమబద్ధీకరించేందుకు కృషి చేస్తుందన్నారు, మరణించిన వీఆర్ఏ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో వినడం చేస్తూ అపాయింట్మెంట్ డి డేట్ ప్రకటించాలని, గుర్తింపు సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, 2001 నుండి వేతన సవరణను అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఆర్టీసీలో కూడా కారుణ్య నియామకాలు, రెగ్యులర్ ప్రాతిపదికన రిక్రూట్మెంట్ జరపాలని, వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచాలని ఆర్టీసీ ఉద్యోగులపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు, ఏసీబీ, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ కేసులు కింద ఉన్న ఉద్యోగుల ఫైల్స్ ను వేగవంతం చేసి క్లియరెన్స్ సి ఉద్యోగుల కేసుల కోసం సమీక్ష కమిటీని నియమించడం, అదేవిధంగా నిర్దిష్ట విచారణ పూర్తయిన తర్వాత ఎంక్వయిరీ ని వేగవంతం చేయడం ద్వారా ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తూ ఈ సమస్యలపై టి ఈ జి జేఏసీ ఆధ్వర్యంలో మే 4న రాష్ట్రస్థాయి ఉద్యోగ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా మే 15న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు, జూన్ 9న రాష్ట్రస్థాయి మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టామన్నారు, సుమారు 13 లక్షల కుటుంబాలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 26 సంఘాలతో ఏర్పడిన జేఏసీ సంఘం అన్ని రకాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వరకు టీజీ జేఏసీ అవిశ్రాంత పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు, కదా ప్రభుత్వంలో తమ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని ఆమె ఇచ్చింది కానీ అమలు చేయడంలో వైఫల్యం చెందారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ సమస్యలను పరిష్కరిస్తామని ఆమె ఇచ్చారు కానీ నేటి వరకు ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించిన పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు

# సీతారాముల కళ్యాణానికి తలంబ్రాలు కలిపిన మహిళలు



ఇల్లందు, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి: పట్టణంలోని 24 ఏరియా శ్రీ సీతారామాలయంలో శ్రీ రామనవమిని పురస్కరించుకొని శనివారం శ్రీ సీతారాం చంద్ర స్వామి కళ్యాణ మహొూత్సవానికి ఉపయోగించే తలంబ్రాలను మహిళలు భక్తిశ్రద్ధలతో కలిపారు. నేడు ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహొూత్సవం జరగనుంది.

# సంప్రదాయబద్ధంగా ఎదుర్కోలు ఉత్సవం





భద్రాచలం, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి )

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసంతపక్ష ప్రయుక్త నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారికి శనివారం రాత్రి సాంప్రదాయబద్దంగా ఎదుర్కోలు ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీ సీతారామ చంద్రస్వామి ఎదుర్కోలు ఉత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. ఉత్సవ విగ్రహాలను పల్లకిపై కొలువు తీర్చి ప్రధాన ఆలయం నుంచి మంగళ వాయిద్యాలతో మిథిలా స్టేడియం ముఖద్వారం వద్దకు తీసుకొని వైకుంఠ ద్వారం వద్ద రామచంద్రుడిని మిథిలా స్టేడియం ద్వారం వైపు సీతమ్మ తల్లిని ఎదురెదురుగా ఆసీనులను చేశారు. రామచంద్రుని వైపు గుదిమెళ్ళ మురళీకృష్ణమాచార్యులు, సీతమ్మ వైపు స్థానాచార్యులు కేఈ స్థలసాయి ప్రాతినిధ్యం వహించారు. ఆయోధ్య నుంచి రాముడు మిథిల నుంచి సీతమ్మ తల్లి వచ్చినట్లుగా వర్ణించారు. అలాగే సీతారాముల గుణగణాలను, సౌందర్యాన్ని, వంశ గౌరవాన్ని, ప్రతిభను ఒకరికి మరొకరు తీసిపోనట్లుగా వర్ణించి ఎంతో ఆసక్తికరంగా నిర్వహించారు. వర్ణనా కార్యక్రమం పరిపూర్ణమైన తరువాత రామయ్య సీతమ్మల తరఫున మంగళ వాయిద్యాలు అనుగుణంగా నృత్యం చేస్తూ మాలా పరివర్తన కార్యక్రమాన్ని ఆహ్లాదకరంగా నిర్వహించారు. ఈ సమయంలో భక్తుల కరతాళ ధ్వనులు అంబరాన్నంటాయి. అనంతరం సీతారామచంద్రులను పక్క పక్కన ఆసీనులను చేసి ప్రత్యేక హారతిని సమర్పించారు. తరువాత జీయర్ మఠం తరపునస్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పట్టువస్త్రాలను దేవాదాయ శాఖ కమిషనర్.శైలజారామయ్యర్ తరపున సమర్పించారు. హైదరాబాద్ లో నిగణేష్ ఆలయం ఛైర్మన్ ఎస్ఎస్ జయరాజు ఆధ్వర్యంలో తయారు చేసిన పోచంపల్లి పట్టువస్త్రాలను సీతారామచంద్రస్వామికి సమర్పించారు. అనంతరం సీతారాములను తిరువీధి సేవకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఈవో ఎల్ రమాదేవి దేవస్థాన పరిపాలన, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ దిఅలుపెరగని పోరాటం



భద్రాచలం, ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి ):

మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్ రామ్ ది అలుపెరగని పోరాటమని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శనివారం ఐటీడీఏ సమావేశ మందిరంలో బాబూ జగ్జీవన్రామ్ 118వ జయంతి వేడుకలను యూనిట్ అధికారులు, సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. తొలుత పీవో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారని, ఆయన దేశానికి ఎన్నో సేవలందించారని, అంటరానివారికి సమానత్వం కోసం ఆలిండియా డిప్రెషన్ సంస్థను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ దేవిద్రాజ్, డీడీ మణెమ్మ, ఈఈ చంద్రశేఖర్, ఎస్ఎసీ రవీంద్రనాథ్, ఏవో సున్నం రాంబాబు, ఉదయభాస్కర్, ఉదయ్కుమార్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



# నియామక పత్రం అందుకున్న ఖాజా గౌస్

ఇల్లందు, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి:

గత కొన్ని రోజుల క్రితం హైదరాబాదులో జరిగిన కిసాన్ ఖేత్ రాష్ట్ర స్థాయి సమావేశంలో రైతుల సభ్యత్వాలు చేసేందుకు కో- కన్వీనర్ గా నియమించిన ఎఐసిసి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అందజేసిన నియామక పత్రాన్ని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ఎఐసిసి అనుబంధ కిసాన్ కేత్ నేషనల్ కోఆర్డినేటర్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత ఉద్యోగులు, కార్మికుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ కు అందజేశారు. ఏఐసిసి, టిపిసిసి సమావేశంలో జిల్లా కిసాన్ ఖేత్ సమావేశంలో జిల్లా అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు.. జనాభా ప్రాతిపదికన ఆయా జిల్లాలలో సుమారుగా లక్షకు పైగా రైతుల సభ్యత్వాలు చేయాలని సూచించారని తెలిపారు. త్వరలో జిల్లా అధ్యక్షులతోపాటు మండల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి సభ్యత్వాల ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తోట వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ కౌన్సిలర్ కమల్ కుమార్ కోరి, మైనార్టీ నాయకులు అక్తర్, అసిఫ్, మున్నా, మాజీ సర్పంచ్ కున్సోత్ రాము, నాయకుడు డి. శివ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి భద్రాచలం నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేక దృష్టి

- సిపిఐ డివిజన్ కార్యదర్శి. కల్లూరి వెంకటేశ్వరరావు. విజ్ఞప్తి



భద్రాచలం టౌన్, ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పట్టణం అభివృద్ధి, రామాలయం అభివృద్ధికి మరింత నిధులు కేటాయించాలి అని సిపిఐ డివిజన్ కార్యదర్శి. కల్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ చేపట్టి అమలు చేయాలని,ఆదివాసీల అభివృద్ధి కోసం ఏర్పడిన ఐ టి డి ఏ ద్వారా సంక్షేమ ఫలాలు ఆదివాసులకు అందేలా గిరిజన సంక్షేమ శాఖపై దృష్టి సాదించాలని అన్నారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిని మల్టీస్పెషల్టి హాస్పిటల్ గా తీర్చిదిద్ది మరింత నిధులు కేటాయించాలని, సుభాష్ నగర్ ప్రాంతం నుండి మొదలైన కరకట్ట నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి భద్రాచలం ని. ముంపు నుండి కాపాడాలని భద్రాచలం పట్టణం, రామాలయం అభివృద్ధికి మరింత నిధులు కేటాయించి భద్రాచలం అభివృద్ధి కి తోడ్పడాలని అన్నారు. పోలవరం పేరుతో ఆంధ్రాలో కలిపిన 5 గ్రామపంచాయతీలను భద్రాచలంలో కలిపి, భద్రాచలం కేంద్రంగా. న్యాయ కళాశాలను. మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని, చర్ల మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ని మంజూరు, వద్దిపేట చెక్ డ్యామ్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసి పోడు సాగు దారులకు పోడు పట్టాలు ఇచ్చి,వలస ఆదివాసి గిరిజనులకు విద్య, వైద్యం, త్రాగునీరు సాగునీరు విద్యుత్తు రోడ్డు సౌకర్యం కల్పించి యస్ టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేలా చర్యలు చేపట్టాలనితెలిపారు.



## శ్రీరామనవమి మహోత్సవానికి అంకురార్పణ

**టేకులపల్లి, ఏప్రిల్ 05, ప్రజాజ్యోతి :**

మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో శ్రీరామనవమి మహోత్సవానికి అంకురార్పణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. శ్రీరామనవమి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీరంగం అజయ్ సాయి చక్రి, విజయసాయి చక్రి పండితులచే వేదమంత్రాలు నడుమ హోమం పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే బాలుర హాస్టల్లో వైద్య శిబిరం



**టేకులపల్లి,ఏప్రిల్ 05,ప్రజాజ్యోతి:**

మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో శనివారం వైద్య బృందంచే వైద్య శిబిరం నిర్వహించి పిల్లలకు చికిత్స అందించారు. అనంతరం పిల్లలకు వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. ఎవరైనా వ్యాధులకు దూరంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం చక్కటి పోషకాహారం తీసుకోవడం ఆరోగ్యకరమని అలాగే పిల్లలు ఆహారం తీసుకునే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత విధిగా చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా శుభ్రంగా నోటిని బ్రష్ చేసుకోవాలని అలాగే రెండు పూటలా స్నానం చేయాలని వదులుగా ఉన్న బట్టలు ధరించాలని తడి బట్టలు ఉపయోగించరాదని పరిశుభ్రత లోపించడం వల్ల చర్మ సంబంధితమైన అంటు వ్యాధులు ఒకరి నుంచి ఒకరికి చాలా త్వరగా వ్యాపిస్తాయని తద్వారా నిద్రలేమితో చదువుల్లో ఆటల్లో వెనుకబడె అవకాశం ఉంటుంది కాబట్టి చక్కటి పరిశుభ్రమైన అలవాట్లు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. చర్మ సంబంధితమైన వ్యాధులు ఉన్న పిల్లల బట్టలు డెటాల్ లో ఉతికి బాగా ఎండకు ఎండిన తర్వాతనే ఉపయోగించాలని ఒకరు వాడిన బెడ్ షీట్స్ టవల్స్ బట్టలు ఎట్టి పరిస్థితుల్లో మరొకరు వాడరాదని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి దేవా,రమేష్ బాబు,రాంబాబు,ప్రసన్న ,రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల నేస్తం

**ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కృషి చేస్తాం**

**నియోజకవర్గ అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నా... ఎమ్మెల్యే జారే**



**అశ్వారావుపేట, ఏప్రిల్ 05, ప్రజాజ్యోతి:**

ప్రతి పేదవాడికి నేస్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శనివారం మండలంలోని కోయ రంగాపురం గ్రామంలో ఐటీడీఏ ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ .10లక్షలతో నిర్మించిన వంతెనను ప్రారంభించారు అనంతరం మండలంలోని పలు గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన సిసి రోడ్లకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పూర్తి సహకారం అందిస్తున్నారని అందుకు వారికి ప్రత్యేకంగా నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తున్నామని ప్రతిపక్షాల జిమ్మిక్కులను ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి సంక్షేమంలో నియోజకవర్గాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు ప్రజల ఆశీర్వాదాలు ముందుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి ప్రదీప్ కుమార్ ,ఎంఈఓ సోయం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, చిలకల గండి ముత్యాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ నరాల శ్రీనివాసరావు, జూపల్లి ప్రమోద్, మిండా హరిబాబు ,వేల్పుల సత్యనారాయణ, ఆకుల శ్రీను పలు గ్రామశాఖల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## రేషన్ షాపు సందర్శించిన బిజెపి మండల నాయకులు

**టేకులపల్లి, ఏప్రిల్05,ప్రజాజ్యోతి:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ టేకులపల్లి మండల కేంద్రంలో మండలం అధ్యక్షులు శంభూ నాయక్ ఆధ్వర్యంలో శనివారం బేతంపూడి గ్రామ పంచాయతీలోని రేషన్ షాప్ సందర్శించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వి.హతీరం నాయక్,పూన్య నాయక్ పార్టీ కార్యకర్తలతో కలిసి రేషన్ షాప్ ని సందర్శించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం యొక్క వాటా శాతాన్ని రేషన్ లబ్ధిదారులకు వివరించటం జరిగింది.ప్రతి రేషన్ షాపు నందు నరేంద్ర మోడీ ఫోటో ని ప్రదర్శించాలని రేషన్ డీలర్లను డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాధవత్ సురేష్ నాయక్,గిరిజన మోర్చా అధ్యక్షులు బానోత్ లక్పతి నాయక్,బిజెపి నాయకులు భూక్య రాందాస్ నాయక్,బోడ గంగ ,బీజేపీ పార్టీ సినియర్ నాయకులు చిక్కా వెంకటేశ్వర్లు,రేషన్ డీలర్ సంతులాల్, రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 7న చలో గిరిజన సంక్షేమ భవన్ ముట్టడి.

**బకాయి పడ్డ 219 కోట్ల ట్రైకార్ రుణాలు ఇవ్వాలని**



టేకులపల్లి, ఏప్రిల్ 05,ప్రజాజ్యోతి: ట్రై కార్ 2019. 2021 సంవత్సరంలో సాంక్షన్ అయిన చెక్కులు సిద్ధం చేసి బ్యాంకు ఖాతాలో డబ్బులు పడని లబ్ధిదారులు తరలి రావాలని గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూగులోత్ రామ్ చందర్ కోరారు. తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాద్ ఏప్రిల్ 7న చలో గిరిజన సంక్షేమ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించడం పట్ల అనేక అనుమానాలు కలుగుతున్నాయి అన్నారు. గత ప్రభుత్వం ట్రై కార్ సంస్థ ద్వారా 2019. 2021 సంవత్సరంలో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులను తీసుకొని అందులోనుండి 30 వేల మందికి రుణాలను మంజూరు చేస్తూ లబ్ధిదారులుగా గుర్తించిందన్నారు. వీరి బ్యాంక్ ఖాతాలో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు. 30 వేల మంది గిరిజన యువతీ యువకులకు రుణాలను మంజూరు చేసి లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు వేయకుండా రద్దు చేయాలని కుట్రలు చేస్తుందని ఆరోపించాయి. ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో జమ చేయకుండానే హడావిడిగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం లబ్ధిదారిలో తీవ్ర ఆందోళన కలుగుతుందని అన్నారు.

# కాలినడకన భద్రాచలానికి..

**ఉభయ గోదావరి జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు**

**భద్రాచలం,ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి ) :**

భద్రాచలంలోని శ్రీసీ తారామచంద్ర స్వామివారి దేవస్థానంలో నిర్వహించే సీతారాముల కల్యాణం(శ్రీరామనవమి) వేడుకలను తిలకించేందుకు సరిహద్దు ఏపీ జిల్లాల నుంచి భక్తులు కాలినడకన శనివారం భద్రాచలం చేరు కున్నారు. జంగారెడ్డిగూడెం, ఉభయ గోదావరి జిల్లా లకు చెందిన సుమారు 10 వేల మంది భక్తులు రెండు రోజుల కిందట చెప్పులు లేకుండా కాలినడకన భద్రా చలానికి బయలుదేరారు. శ్రీరామ నామస్మరణ చేసుకుంటూ సుమారు 150 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేసి భద్రాద్రికి చేరుకున్నారు. పాదయా త్రగా ఉదయం నుంచి వస్తున్న భక్తులకు భద్రాచలంప్రారంభం కూనవరం రోడ్లోని వీరభద్ర ఫంక్షన్ హాల్ వద్ద పలువురు దాతలు అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం రామాలయానికి చేరుకున్న భక్తు లకు ఆలయ ఈఓ రమాదేవి స్వాగతం పలికారు. అనంతరం వారు రామయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసే విధంగా ఈఓ ఏర్పాట్లు చేశారు.



# భక్తుల సౌకర్యాలు ఇవే

**భద్రాచలం, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి):**

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసంతపక్ష ప్రయుక్త నవాహ్నిక తిరు కల్యాణ బ్రహ్మోత్సవాల పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు సౌకర్యాలు ఇలా.... ప్రసాదం కౌంటర్లు: కోర్టు ఆవరణలో, స్టేడియం వెనుకు పార్కింగ్ స్థలంలో వెహికిల్ పార్కింగ్ ప్రదేశాలు: మిథిలా స్టేడియం వెనుక గల పార్కింగ్ స్థలం, గోదావరి బ్రిడ్జి పక్కన ఖాళీ స్థలం (మెయిన్ రోడ్డు), మార్కెట్ యార్డు(చర్ల రోడ్డు), జూనియర్ కళాశాల క్రీడామైదానం( ఐటీడీఏ రోడ్డు)

సమాచార కేంద్రాలు: ఆంజనేయస్వామి వారి విగ్రహం వద్ద, ఆర్టీసీ బస్ స్టాండు ఆవరణ. తానీషా కల్యా మండపం, ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మరుగుదొడ్లు, మూత్రశాలలు: ఆర్టీసీ బస్ స్టాండు ఆవరణ, కల్యాణ మండపం పక్కన, గోదావరి నది స్నాన పుట్టాల పక్కన, విస్తాకాంప్లెక్సు వెనుక వైపు, వసతి సౌకర్యాల వద్ద ఉచిత వసతి సౌకర్యం: విస్తాంకాంప్లెక్సు పక్కన, ప్రాథమిక చికిత్స కేంద్రాలు: ఆంజనేయస్వామి విగ్రహం వద్ద, ఆర్టీసీ బస్ స్టాండు, విస్తా కాంప్లెక్సు, గోదావరి ఘాట్, కల్యాణ మండపం వద్ద, ఆలయ ప్రాంగణంలో, తానీషా. కల్యాణ మండపంలో, సాధువుల మండపం, తాగునీరు: అన్ని ప్రధాన కూడళ్లలో తాగునీటి కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

**భక్తులకు ముఖ్య సూచనలు ఇలా:**

ఏప్రిల్ 06న ఉదయం 08:30గంటల నుంచి కళ్యాణ క్రతువు జరిగే మిథిలా స్టేడియంలో ప్రవేశ క్యూలైను లోనికి అనుమతిస్తారు. ఉదయం 08:00 గంటల కల్లా స్టేడియం వద్దకు రావాలి. సూచించిన గేటు ద్వారా క్యూలైన్లో మీ సెక్టార్లలోకి ప్రవేశించాలి. అంతేకాకుండా తెల్లవారుజామున 4 నుంచి 7 గంటల వరకు, తిరిగి తెల్లవారుజామున 08:30 గంటల నుంచి భక్తులకు మూలవరుల దర్శనం, ఉచిత దర్శనం, రూ100 ప్రత్యేక దర్శనం క్యూలైన్ల ద్వారా ఏర్పాటు చేశారు. సూచించిన గేటు ద్వారా క్యూలో మీ సెక్టారులోకి ప్రవేశించాలి. భక్తులు తమ వస్తువులను ఆభరణాలను జాగ్రత్తగా దొంగల బారి నుంచి కాపాడుకోవాలి. చిన్న పిల్లల జేబుల్లో వారి చిరునామాలను తెలుపు పత్రాలను ఉంచాలి. తప్పిపోయిన పిల్లల గురించి, చోరీ అయిన వస్తువుల గురించి వెంటనే పోలీసులకు, దేవాలయ ఆఫీసుకు సమాచారం అందించాలి. స్వామి వారి ప్రసాదం : లడ్డూ 100 గ్రాములు రూ.25, పెద్ద లడ్డూ 400 గ్రాములు రూ.100 దేవస్థానం ఏర్పాటు చేసిన కౌంటర్లో విక్రయించబడును.

భక్తుల సమాచారం కోసం : దేవస్థానం, పోలీసు, స్వచ్ఛంద సంస్థల సహకారం పొందవచ్చు.

**అత్యవసర పరిస్థితుల్లో :**

భద్రాచలం, ఏఎస్పీ 87126 82109,
ల్యాండ్: 232440
పట్టణ పోలీసు స్టేషన్ 232433 లేదా 100
పట్టణ సీఐ: 87126 82105, ల్యాండ్ 232472
అగ్నిమాపక కేంద్రం 101
భద్రాద్రి దేవస్థానం కార్యాలయం 232428,
సీఆర్వో కార్యాలయం 7660007672 నెంబర్లలో సంపాదించవచ్చు.




# పర్ణశాలలో కల్యాణానికి సర్వం సిద్ధం

**భద్రాచలం కల్చరల్ ,ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి):**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో శ్రీసీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధం చేశారు. కల్యాణానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు పూర్తిచేశారు. కల్యాణం జరిగే మండపంతో పాటు ఆలయ ప్రాంగణం అంతా వస్త్రాల తో డేకరేషన్ చేశారు. కల్యాణానికి ముందే భక్తులు భారీగా పర్ణశాలకు తరలివచ్చి స్వామివారిని దర్శిం చుకున్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు చేశారు. రెవెన్యూ, పం చాయతీ, పోలీస్, ఆలయ అధికారులు పర్ణశాల గ్రామంలోనే ఉంటూ శ్రీరామనవమి వేడుకల విజయవంతానికి కృషి చేస్తున్నారు. పర్ణశాల వచ్చే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు గోదావరి నదిలో ఇబ్బంది ఉండడంతో ఇరిగేషన్ , మిషన్ భగీరథ అధికారులు , సిబ్బంది గోదావరిలో 5హెచ్పీ మోటార్ ఏర్పాటు చేసి స్నాన ఘట్టాల వరకు పైప్ లైన్ వేశారు. ఎండలు బాగా ఉండడంతో పంచాయతీ ఆధ్వర్యంలో మోటార్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నారు. నవమి సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఎస్ఐలు సీఆర్పీఎఫ్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి

**టేకులపల్లి,ఏప్రిల్ 05,ప్రజాజ్యోతి :**



భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి పురస్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎంకే రాష్ట్ర అధ్యక్షులు మంతెన ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర కార్మిక మంత్రి 1971 రెండో పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రి గాను ఉన్నారు అని అన్నారు. ఆ ఫలితంగానే బంగ్లాదేశ్ ఏర్పాటు సుఖము ఏర్పడింది భారతదేశంలో హరిత విప్లవం భారత వ్యవసాయాన్ని ఆధునికరించడంలో అతను అందించినటువంటి సేవలు అమోఘము వ్యవసాయ మంత్రిగానూ ఒకే టైంలో తన రెండు పదవులు పదవి కాలాము 1974 నా కరువు సమయంలో నారా సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించడం జరిగింది. అటువంటి గొప్ప నాయకుని సంఘసంస్కర్త అయినటువంటి బాబు జగ్జీవన్ రావు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో గుజ్జునూరి ఏసయ్య ,గుజ్జునూరి పవన్, కొంగర చంద్రశేఖర్ ,పాయం లెనిన్, ఈసం అభి, ఈసం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా



**పాల్వంచ (రూరల్), ఏప్రిల్ 05,ప్రజా జ్యోతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో కనకదుర్గ దేవస్థానము,ఈ రోజు ఉదయం తెలంగాణ హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి,అర్చకులు,ఋత్వికులు, సిబ్బంది పాల్గొన్నారు,వీరికి పూజల అనంతరం వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందించారు.




## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెరుగన్నం, మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లు పంపిణీ

**భద్రాచలం, ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం భక్తులకు పెరుగన్నం, మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట దేవదానం, పూసల శ్రీనివాసచారి శనివారం తెలిపారు. 2వేల మందికి పెరుగన్నం, 3వేల మందికి మజ్జిగ ప్యాకెట్లు, 3వేల మంచినీటి ప్యాకెట్లను అందించడం జరుగుతుందని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పదవ విద్యార్థులకు,ఘనంగా వీడ్కోలు కార్యక్రమం




**పాల్వంచ, ఏప్రిల్ 05,ప్రజా జ్యోతి :**

స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శనివారం నాడు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు,ఈ ప్రత్యేక సందర్భంగా విద్యార్థుల ఆనందం, భావోద్వేగం మిళితమైన అపురూప క్షణాలను అందరూ ఆస్వాదించారు, ఈ సందర్భంగా కరస్పాండెంట్ జి భాస్కరరావు,ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎదురు అయ్యే ప్రతి సవాలను అవకాశంగా మార్చుకొని తమ కల లను నిజం చేసుకోవాలని, తమకున్న క్రమశిక్షణ ధైర్యం సమర్థత విజయానికి మార్గదర్శకాలు కావాలని ఆకాంక్షించారు,విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ ఈ పాఠశాలలో పొందిన జ్ఞానం తమకు భవిష్యత్తులో మార్గ నిర్దేశం చేస్తుందని ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎప్పటికీ గుర్తుండి పోతుందని,ఈ పాఠశాలతో ఏర్పడిన అనుబంధం,పొందిన విద్య విలువలు ఆటలు పరీక్షల ఒత్తిళ్లు టీచర్ల శిక్షలు మరచిపోలేని మధురస్మృతులు గా మిగిలిపోతాయని భవిష్యత్తుకు బలమైన పునాదులు అవుతాయని భావోద్వేగంతో తెలియజేసినారు. ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి... పాట ప్రదర్శన ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురి చేసినది, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 5, ప్రజా జ్యోతి**



స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదా యకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పేదరి కంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. జాతీయోద్య మంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరి షత్ సభ్యుడిగా సేవలందించారని, స్వాతం త్ర్యానంతరం తొలి ప్రధానమంత్రి జవహ ర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబూజీ తనదైన ముద్ర వేశారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్న తికి ఎంతగానో పాటుపడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావు జీవితాన్ని ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ం ఈ కార్యక్రమంలో అదనప కలెక్టర్ డి వేణుగోపాల్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూర్య, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రమాదేవి, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా అధికారులు, అన్ని శాఖల సిబ్బంది మరియు కాకెళ్లి సైమన్ కమిటీ కన్వీనర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త బిజెపికి పునరంకితం కావాలి

**దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి ఉత్సవాలు**

**పార్టీకి శ్రమించిన సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు**

**కొత్తగూడెం ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి**



భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా వారి హయాంలో పార్టీకి పనిచేసిన సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానించిన జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ సీతారాం నాయక్, భారత కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులైన ఉపేందర్ సింగ్,లక్ష్మి దంపతులు, ఎల్లంకి మురళీమోహన్,సుబ్బారావు, పైడిపాటి రవీందర్ మరియు సీనియర్ నాయకులను సన్మానించడం జరిగింది. తదనంతరం జరిగిన జిల్లా ముఖ్య పార్టీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జీవికే మనోహర్, జంపన సీతారామరాజు, చింతలచెరువు శ్రీనివా సరావు ..కుంజా ధర్మారావు, బాలరాజు, డాక్టర్ విజయ లక్ష్మి, పైడిపాటి రవీందర్, బాలునాయక్,గొడుగు శ్రీధర్, పసుమర్తి సతీష్, జల్లారపు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు అందుకుంటున్న బండారు ఆశ

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 5, ప్రజా జ్యోతి**



జాతీయస్థాయి ఆన్లైన్ భగవద్గీత కంఠస్థ పోటీల్లో పాల్వంచకు చెందిన బండారు బాలకృష్ణ సతీమణిల కుమార్తె బండారు ఆశ బంగారు పథకాన్ని కైవసం చేసుకుని అవార్డు దక్కించుకుంది, గత నెల 13వ తేదీన కర్ణాటక రాష్ట్ర మైసూరు గణపతి సచ్చిదానంద స్వామి దత్త పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీలలో బండారు ఆశ 18 అధ్య మ్యాల లోని 700 శ్లోకాలను కంఠస్థం చేసి బంగారు పథకాన్ని సాధించినట్లు ఆశ తల్లిదండ్రులు శనివారం విలేకరులకు తెలిపారు, ఈనెల రెండో తేదీన హైదరాబాద్ దిండిగల్ లో గల దత్తపీఠం ఆశ్రమంలో గణపతి సచ్చిదానంద స్వామి వారి చేతుల మీదుగా బంగారు పతకాన్ని, అదేవిధంగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు వారు తెలిపారు